ChimataMusic.com

# నవ్వులు రువ్వే పువ్వమ్మ..

**చిత్రం: గాజుల కిష్టయ్య (1975)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: ఆచార్య ఆత్రేయ**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

నవ్వులు రువ్వే పువ్వమ్మా..

నవ్వులు రువ్వే పువ్వమ్మ..

నీ నవ్వులు నాకు ఇవ్వమ్మ..

వున్న నాలుగు నాళ్ళు నీలా ఉండిపోతే చాలమ్మా..

నవ్వులు రువ్వే పువ్వమ్మ..

నీ నవ్వులు నాకు ఇవ్వమ్మ.. ఆ.. పువ్వమ్మ..

**చరణం 1:**

ఆకుల పయ్యెదలో, నీ ఆడతనాన్ని దాచావు..

రేకుల కెంపులలో, నీ రేపటి ఆశలు నింపావు..

ఆ ముసుగు తీసిన ముద్దు ముఖాన, మొగ్గ సొగసే వుందమ్మ..

నవ్వులు రువ్వే పువ్వమ్మ..

నీ నవ్వులు నాకు ఇవ్వమ్మ.. ఆ.. పువ్వమ్మ..

**చరణం 2:**

ఈ తోట మొత్తము కమ్మినవీ.. నీ దోరవయసు అందాలు..
ఈ గాలి మత్తులో వున్నవీ.. నీ కన్నె మనసులో కైపులు

ఈ తోట మొత్తము కమ్మినవీ.. నీ దోరవయసు అందాలు..
ఈ గాలి మత్తులో వున్నవీ.. నీ కన్నె మనసులో కైపులు

నువ్వు ఒలకబోసే ఒంపుసొంపులకు ఒడినిపడతానుండమ్మ..

నవ్వులు రువ్వే పువ్వమ్మ..
నీ నవ్వులు నాకు ఇవ్వమ్మ.. ఆ.. పువ్వమ్మ..

**చరణం 3:**

ఏ కొమ్మకు పూచావో.. ఏ కమ్మని తేనెలు తెచ్చావో..
ఏ పాటకు మురిసేవో.. ఏ తేటికి విందులు చేసేవో..
ఆ పాట గానో, తేటి గానో, పదినాళ్ళున్నా చాలమ్మ..

నవ్వులు రువ్వే పువ్వమ్మ.. నీ నవ్వులు నాకు ఇవ్వమ్మ..
వున్న నాలుగు నాళ్ళు నీలా ఉండిపోతే చాలమ్మా..

నవ్వులు రువ్వే పువ్వమ్మ..
నీ నవ్వులు నాకు ఇవ్వమ్మ.. ఆ.. పువ్వమ్మ..